నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

మంగళవారం 31 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 31, 2023
RANGAREDDY
పేజీలు : 12
PAGES



మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన మద్దూర్ మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు

# చేరికల హోరు

**కాంగ్రెస్‌లో కాసులతో.. బీఆర్‌ఎస్‌లో స్వచ్ఛందంగా చేరికలు**

**గులాబీ పార్టీకే జైకొడుతున్న ప్రతి పల్లెజనం**

**జీర్ణించుకోలేక కాంగ్రెస్ కొనుగోళ్ల వ్యాపారం.. అమ్ముడుపోయే వాళ్లు ఓసారి ఆలోచించండి.. ఎవరితో మనుగడ సాధ్యమో గుర్తించండి**

**మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి**

**కొడంగల్ పట్టణంలో మంత్రి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు**

7

'బీఆర్‌ఎస్ పార్టీలోకి నిత్యం చేరికల జోరు కొనసాగుతున్నది.. ఏ పల్లెకెళ్లినా గులాబీ పార్టీకే జనం జైకొడుతున్నారు..' అని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొడంగల్ పట్టణంలో మద్దూర్ మండలం చెన్నారెడ్డిపల్లి, మల్‌రెడ్డిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు మంత్రి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో భారీగా చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌కు లభిస్తున్న ప్రజల సంపూర్ణ మద్దతును జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కొనుగోలు చేయాలని యత్నిస్తున్నారని ఆరోపించారు. అమ్ముడుపోయే వాళ్లు ఆలోచించాలని, ఎవరితో అభివృద్ధి సాధ్యమో ఆలోచించాల్సిన అవసరం ఉన్నదన్నారు.

– కొడంగల్, అక్టోబర్ 30

- ఉద్యమాల గడ్డపై అభివృద్ధి పరుగులు
- సబ్బండ వర్ణాలకు సంక్షేమ ఫలాలు
- పరిశ్రమలకు కేరాఫ్‌గా ఆదిబట్ల, కొంగరకలాన్
- ఐదేండ్లలో అక్షరాల రూ.2,931కోట్ల అభివృద్ధి
- బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మారిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు
- హ్యాట్రిక్ కొట్టిన మంచిరెడ్డికి మరోసారి జైకొట్టేందుకు సిద్ధమవుతున్న ప్రజలు

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం.. ఆదిబట్లలోని ఓ కంపెనీ



# 'పట్నం'లో.. గులాబీ హవా..



మంచాల మండలంలోని పటేల్‌చెరువు తండాలో..



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీకి కంచుకోటలా మారింది. ఇప్పటికే హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గుర్తింపు పొందిన మంచిరెడ్డి ప్రజల మన్ననలు పొందడంతో మళ్లీ గులాబీ జెండా రెపరెపలాడనున్నది. ఐదేండ్ల కాలంలోనే అక్షరాలా రూ.2,931కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ప్రత్యేక కృషితో ఒకప్పటి ఉద్యమాల గడ్డపై నేడు పారిశ్రామిక రంగం పరుగులు తీస్తున్నది. ఆదిబట్ల, కొంగరకలాన్ ప్రాంతాల్లో రూ.6,982.85కోట్ల పెట్టుబడులతో 173 పరిశ్రమలు ఏర్పాటు కాగా, ఎంతో మందికి ఉపాధి లభించింది. కొంగరకలాన్‌లో కలెక్టరేట్ ఏర్పాటుకాగా జిల్లా ప్రజలకు పాలన చేరువైంది. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, కుల వృత్తులకు చేయూత తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు సబ్బండ వర్ణాలకు అందుతున్నాయి. 'మిషన్ కాకతీయ'తో చెరువుల పునరుద్ధరణతో పాటు పార్కుల ఏర్పాటుతో సర్వాంగ సుందరంగా మారాయి. 'మిషన్ భగీరథ'తో ఇంటింటికీ తాగునీరు సరఫరా అవుతున్నది. దవాఖానలను అప్‌గ్రేడ్ చేయడంతో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందుతున్నాయి. పల్లె, పట్టణ ప్రగతితో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందడంతో నియోజకవర్గ రూపురేఖలు మారాయి. మళ్లీ మంచిరెడ్డి బరిలో నిలువగా జైకొట్టి గెలిపించుకునేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధమవుతున్నారు.

– రంగారెడ్డి, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..

# ఓటేద్దాం..

**ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో విస్తృత ప్రచారం**

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- 80 ఏండ్లు దాటిన వృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం
- మహిళలు, దివ్యాంగులు, కొత్త ఓటర్లకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఈవీఎం డెమో స్టేషన్ కేంద్రాల ఏర్పాటు
- ఓటు బదిలీ, కొత్త ఓటు నమోదుకు నేడే చివరి గడువు

సెంటర్ స్ప్రెడ్‌లో..

ఓటు హక్కు వజ్రాయుధం వంటిది. మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మనల్ని పాలించే ఉత్తమ పాలకులను ఎన్నుకునే గొప్ప అవకాశం. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈసారి 80 ఏండ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించింది. మహిళలు, దివ్యాంగులు, కొత్త ఓటర్లకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఈవీఎం డెమో స్టేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి పనితీరుపై అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో 33,56,056 మంది ఓటర్లు ఉన్నారు. ఓటు బదిలీ, కొత్త ఓటు నమోదుకు ఈ నెలాఖరు వరకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది.

– రంగారెడ్డి, అక్టోబర్ 30(నమస్తే తెలంగాణ)




ఓటు హక్కుపై ప్రచారం చేసే వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్